కలం
ప్రజల గళం...
kalamdaily.com
Follow on: Kalamtelugu
శుక్రవారం, మార్చి 13, 2026
పేజీలు: 3

360° SINGLE TOPIC

గ్యాస్ - ట్రబుల్



హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఓ ఏజెన్సీ వద్ద గ్యాస్ కోసం వినియోగదారుల ఎదురుచూపులు

# గ్యాస్ బాంబ్

## హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టల్స్‌కు కమర్షియల్ సిలిండర్ల సప్లై బంద్

## ప్రభుత్వ ఆఫీసులు, ఆస్పత్రులకు మొదటి ప్రయారిటీ

## తెలంగాణ ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్ నిర్ణయం

ఇరాన్‌లో జరుగుతున్న యుద్ధం తెలంగాణపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నది. హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీల్లో క్యాంటీన్లు బంద్ అయ్యాయి. ఐటీ కారిడార్ సమీపంలోని హాస్టళ్లలో బ్రేక్‌ఫాస్ట్, లంచ్ మెనూలలో ఫుడ్ ఐటెమ్స్ తగ్గిపోయాయి. రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్స్ మూతబడ్డాయి. హోటళ్లు, రెస్టారెంట్‌లలో పార్సిల్ సెక్షన్‌కు బ్రేక్ పడింది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలు గణనీయంగా తగ్గిపోయాయి. కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లు పరిమిత స్థాయిలో సరఫరా కావడంతో నాలుగైదు రోజులుగా కొన్ని ఆంక్షలతోనైనా ఇవి నడిచాయి. కానీ ఆయిల్ కంపెనీల ఆదేశాలతో ప్రభుత్వ ఆఫీసులు, ఆస్పత్రులకు మినహా ఇతర కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్లకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఎంతకాలం ఈ అనిశ్చితి కొనసాగనున్నదో తెలియని గందరగోళం నెలకొన్నది. ఎల్పీజీ కొరత లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్తున్నా.. గ్రౌండ్ రియాలిటీ ఇందుకు భిన్నంగా ఉన్నది. ఉపాధి అవకాశాల్లేకుండా చేసిన గ్యాస్ బాంబ్ పై కలం 360 డిగ్రీస్ స్పెషల్...

– తెలంగాణ బ్యూరో, కలం



## ప్రయారిటీ ప్రకారం సప్లై

క్రూడ్ ఆయిల్ దిగుమతిలో ఏర్పడిన సంక్షోభం ఎల్పీజీ ఉత్పత్తిపై పడింది. నాలుగైదు రోజుల క్రితమే ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ వంట గ్యాస్ ఉత్పత్తిని కనీసంగా 25% పెంచాలనే నిర్ణయం తీసుకున్నది. ఉత్పత్తి, సప్లై, డిమాండ్ మధ్య తేడాల్లేకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయి. ఆయిల్ కంపెనీలు సైతం ప్రొడక్షన్ కెపాసిటీని పెంచాయి. ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందుల్లేకుండా ప్లాన్ చేశాయి. డొమెస్టిక్ సిలిండర్లకు ప్రయారిటీ ఇచ్చి రెండున్నర రోజుల్లోనే రీఫిల్లింగ్ సిలిండర్లను సరఫరా చేయడంపై ఫోకస్ పెట్టాయి. గృహ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా కమర్షియల్ సిలిండర్ల సప్లై మీద ఆంక్షలు విధించాయి. ప్రభుత్వ ఆఫీసులు, ఆస్పత్రులకు మాత్రమే కమర్షియల్ సిలిండర్లను ప్రయారిటీ ప్రకారం సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హోటళ్లు, హాస్టళ్లు, రెస్టారెంట్లకు సిలిండర్ల సరఫరా కంప్లీట్‌గా బంద్ అయింది.

## బ్యాచ్‌లర్స్‌కు మొదలైన కష్టాలు



కమర్షియల్ సిలిండర్ల సప్లై మీద ఎల్పీజీ డీలర్లు పూర్తి బ్యాన్ విధించడంతో హాస్టళ్లు, హోటళ్ల మీద ఎక్కువ ఎఫెక్ట్ పడింది. స్టాక్ ఉన్నంతవరకు సిలిండర్లను వాడుతున్నాయి. ఆ తర్వాత పరిస్థితిపై స్పష్టత కొరవడింది. హాస్టళ్లలో ఉన్నవారికి ఫుడ్ అందించడం టెన్షన్‌గా మారింది. వంట గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా కట్టెల పొయ్యి ఏకైక మార్గంగా కనిపిస్తున్నది. ఇప్పటికే చాలా హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్ కట్టెల పొయ్యి సమకూర్చుకున్నాయి. హాస్టళ్లు మూసేస్తే లేదా మెస్ ఫెసిలిటీ క్లోజ్ చేస్తే ఎటు వెళ్లాలనే ఆందోళన బ్యాచ్‌లర్స్‌లో మొదలైంది. ఎల్పీజీ కొరతతో ఇప్పటికే ఫుడ్ ఐటెమ్స్ రేట్లు పెరిగాయి. వారం రోజులుగా బ్లాక్‌లో కమర్షియల్ సిలిండర్లను ఎక్కువ ధరకు కొనగలిగామని, ఇప్పుడు డీలర్లే నిషేధం విధించడంతో సప్లై కంప్లీట్‌గా ఆగిపోయినట్లేనని హాస్టల్ ఓనర్లు వాపోయారు. నగరంలో దాదాపు 20 వేల రెస్టారెంట్లు, 40 వేల హోటళ్లు, కేఫ్‌లు, హాస్టళ్ళపై ఈ ప్రభావం పడింది.



# సీఎన్జీ బంకుల్లో ఆటోల క్యూ

సీఎన్జీ షార్టేజీతో హైదరాబాద్‌లోని సీఎన్జీ బంకుల దగ్గర కిలోమీటర్ల మేర ఆటోలు, కార్లు బారులు తీరుతున్నాయి. పెట్రోల్‌తో నడిపించుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ ఖర్చుకు తగిన ఆదాయం రాదన్నది ఆటో డ్రైవర్ల ఆవేదన. గంటల తరబడి బంకుల దగ్గర వెయిటింగ్‌లో ఉండాల్సి రావడంతో బుకింగ్స్ తగ్గిపోతున్నాయని, మామూలు రోజులతో పోలిస్తే సగం ఆదాయం మాత్రమే వస్తున్నదన్నారు. ప్రస్తుతం ఎల్పీజీ, సీఎన్జీకి మాత్రమే ఇబ్బందులు ఉన్నట్లు ఆయిల్ కంపెనీలు చెప్తున్నా భవిష్యత్తులో పెట్రోలు, డీజిల్‌కు కూడా వస్తుందేమోననే ఆందోళనతో బైక్, కార్లు, వ్యాన్‌లు, ఓమ్నీ బస్సులు, జీహెచ్ఎంసీ టిప్పర్లు, లారీలు బంకులకు క్యూ కడుతున్నాయి. ట్యాంక్ ఫుల్ చేసుకుంటున్నాయి. దీంతో బంకులపై ఒత్తిడి పెరిగింది.

## డొమెస్టిక్‌పై ప్రెషర్ పడకుండా...

గల్ఫ్ దేశాల నుంచి క్రూడాయిల్ సప్లైలో తలెత్తిన సంక్షోభంతో గృహ వినియోగదారులపై ఎఫెక్ట్ పడకుండా డొమెస్టిక్ కు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలంగాణ ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గవర్నమెంట్ ఆఫీసులు, ఆస్పత్రులకు మినహా ఇతర వ్యాపారాలకు కమర్షియల్ సిలిండర్ల సప్లైను పూర్తిగా ఆపేసినట్లు చెప్పారు. డొమెస్టిక్ సప్లై మీద ప్రభావం పడకుండా చూసుకుంటున్నామన్నారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలతో డొమెస్టిక్ వినియోగదారుల్లో ఆందోళన నెలకొన్నదని, అందువల్లనే నాలుగైదు రోజులుగా బుకింగ్స్ ఊహకు అందని తీరులో పెరిగాయని తెలిపారు. డీలర్లకు రావాల్సిన కమర్షియల్ సిలిండర్లు దాదాపు 25% మేర తగ్గాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 5 వేల కమర్షియల్ కనెక్షన్లు ఉన్నా రోజుకు దాదాపు 4 వేల సిలిండర్ల డెలివరీ ఉంటుందని, అందువల్లనే ఆఫీసులు, ఆస్పత్రులు మినహా మొత్తం కమర్షియల్ సప్లై ఆపేసినట్లు వివరించారు.





Reg No: 478/2020

IT Corridor Hostel Association

IMPORTANT MESSAGE

Dear All,

Due to the ongoing **US, Israel, and Iran war,** we are currently facing a **gas cylinder shortage** from today onwards. To reduce gas consumption and manage the situation, we request **all hostel owners** to follow the below guidelines until the situation improves:

- **Tea and coffee** may not be served temporarily.
- **Chapathi, Dosa, Puri,** and other time-consuming or **high oil-consumption** breakfast items **will be avoided.**
- **Depending** on the situation and scarcity, some **curries** and extra food items may be **temporarily stopped.**
- **Food items** like rice and other basic meals **will be served** until the gas shortage situation improves.
- **Self-cooking** facilities will be **temporarily stopped.**

**We request all hostel owners** to implement alternate **cooking** methods and kindly inform guests about the situation.

**Thank you for your cooperation.**

IT Corridor Hostel Association

Indra Nagar., Opp UCO bank., Gachibowli, Hyderabad - 32

ఇరాన్ వార్, గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్లలో మెనూను తగ్గించినట్లు ప్రకటించిన ఐటీ కారిడార్ హాస్టల్స్ అసోసియేషన్




సికింద్రాబాద్‌లో వాణిజ్య అవసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్లు వాడుతుండగా పట్టుకున్న సివిల్ సప్లయీస్ అధికారులు

## గ్యాస్ బుకింగ్ గడువు 45 రోజులకు పెంపు

గ్రామీణ ప్రాంతాలకు వర్తింపు..
పట్టణాలకు మాత్రం 25 రోజులు

ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ గడువును కేంద్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. రెండు గ్యాస్ సిలిండర్ల మధ్య బుకింగ్ కు గ్యాప్ ను 45 రోజులుగా నిర్ణయించింది. ఇది గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. పట్టణ ప్రాంతాలకు మాత్రం 25రోజుల పీరియడ్ ఉంటుందని ప్రకటించింది. వాస్తవంగా గ్రామీణం, పట్టణం అనే తేడాలేకుండా వెయిటింగ్ పీరియడ్ 21 రోజులు ఉండగా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, గ్యాస్ కొరతతో దాన్ని ఇటీవల 25 రోజులకు కేంద్రం చేర్చింది. తాజాగా గ్రామీణ ప్రాంతాలకు నెలన్నరగా నిర్ణయించింది.



### బ్లాక్ చేస్తే ఏజెన్సీలు రద్దు

తెలంగాణలో డొమెస్టిక్ గ్యాస్ కొరత లేదు. కమర్షియల్ గ్యాస్ సరఫరా మాత్రం కొంత ఆగింది. ప్రజలు ఆందోళన చెందొద్దు. ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ ను బ్లాక్ మార్కెట్‌లో అమ్మితే ఏజెన్సీలను రద్దు చేస్తాం.

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ప్రభుత్వ ఆదాయానికీ గండి

ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీమ్ ఎల్పీజీ సిలిండర్లపైనా ఇరాన్ యుద్ధ ప్రభావం పడింది. ఎల్పీజీ సిలిండర్ల ధరలు పెరగడంతో ప్రభుత్వం మీద ఆ మేరకు సబ్సిడీ భారం పెరిగింది. ఇంకోవైపు హోటళ్లు, హాస్టళ్లు, రెస్టారెంట్లు, రోడ్‌సైడ్ కేఫ్‌లు తదితరాలకు సిలిండర్ల సరఫరా పూర్తిగా ఆగిపోవడంతో ఆ మేరకు కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆదాయం తగ్గిపోతున్నది. ఇవి నడిస్తేనే నిత్యావసరాల కొనుగోలుపై ప్రభుత్వానికి వాణిజ్య పన్నులు, జీఎస్టీ రూపంలో ఆదాయం సమకూరుతుంది. ఇప్పుడు ఈ యాక్టివిటీస్ మొత్తం ఆగిపోవడంతో ఆ ఎఫెక్ట్ కమర్షియల్ ట్యాక్స్ రూపంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నది. మరోవైపు విద్యుత్ వినియోగం పెరిగి డిస్కంలకు కూడా ఆదాయం పెరుగుతుంది. ఒక రకంగా కొవిడ్ టైమ్ తరహా ఆంక్షలు క్రమంగా మొదలైందనే భావన చాలామందిలో నెలకొన్నది.

## కట్టెలకు ఫుల్ డిమాండ్

హోటళ్లు, రెస్టారెంట్లకు ఎల్పీజీ సిలిండర్ల సప్లై ఆగిపోవడంతో ప్రత్యామ్నాయంగా కొన్ని హోటళ్లు కట్టెల పొయ్యి వైపు మరలాయి. మార్కెట్‌లో క్వింటాల్ కట్టెలను రూ. 1500 పెట్టి కొంటున్నాయి. బిజినెస్ అవసరాలకు తగ్గట్టు ఒకేసారి ఐదారు క్వింటాళ్లను ఆయా హోటళ్లు కొనుగోలు చేస్తున్నాయి. కట్టెలకు డిమాండ్ పెరగడంతో సప్లై ఆ మేరకు ఉండట్లేదు. దీంతో వాటి ధర కూడా పెరిగిపోతున్నది. నిన్నమొన్నటి వరకూ క్వింటాల్ ధర రూ. 800 – 1000 మధ్య ఉంటే ఇప్పుడు రూ. 1,500 అయింది. రంజాన్ సీజన్ కావడంతో బిర్యానీ ఆర్డర్లు, వ్యాపారం దెబ్బతినకుండా హోటళ్లు ఇలాంటి ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నాయి.



# హైదరాబాద్‌లో గ్యాస్ కష్టాలు

ఇంట్లో ఎన్ని ఉన్నా..
కడుపులో ముద్ద దిగాలంటే
ముందుగా పొయ్యి
వెలగాల్సిందే! ఎక్కడో
ఇరాన్‌లో జరుగుతున్న వార్..
మన దగ్గర పొయ్యిలో మంట
లేకుండా చేస్తున్నది.
జనానికి గ్యాస్ కష్టాలను తెచ్చిపెట్టింది.

ఏజెన్సీల ముందు పడిగాపులు..
బుక్ చేసుకున్నా ఎప్పుడు గ్యాస్ డెలివరీ
అవుతుందో తెలియని అయోమయం..
కమర్షియల్ గ్యాస్ సప్లయ్
ఆగిపోవడంతో మూతపడుతున్న
హోటళ్లు, హాస్టళ్లు.. ఇప్పటికే మెనూలను
తగ్గించేసిన రెస్టారెంట్లు.. సీఎన్జీ
కోసం ఫిల్లింగ్ స్టేషన్ల ఎదుట
ఆటోవాలాలా ఎదురుచూపులు..
మూడురోజులుగా
హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా
ఇవే దృశ్యాలు. వార్ వడ్డించిన
కష్టాలకు ఇవే
సజీవ సాక్ష్యాలు!!

– తెలంగాణ బ్యూరో, కలం





